# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 01-09-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-09-01 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-09-02 | 2023-09-03 | 2023-09-04 | 2023-09-05 | 2023-09-06 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 36.0 | 45.0 | 10.0 | 8.0 | 8.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.6 | 34.2 | 34.0 | 34.4 | 34.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.0 | 22.8 | 23.2 | 23.5 | 23.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 89 | 82 | 80 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 76 | 78 | 74 | 68 | 65 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 12 | 8 | 8 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 240 | 270 | 290 | 290 | 290 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 6 | 4 | 4 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున నేలలో తేమను బట్టి కంది, ఆముదం, సజ్జ, జొన్న మరియు ఉలవ వంటి పంటలు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా సాఫ్ (బావిస్టిన్ + మాంకోజెబ్) 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నాట్లు వేసుకొంటున్న రైతులు ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఆశించకుండా నారు చివర్లు త్రుంచి నాట్లు వేసుకోవాలి. సుడిదోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. కాలి బాటలు వదలి నాటుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం జిల్లాలో డ్రమ్ సీడర్ తో నేరుగా వరి విత్తే రైతులు విత్తిన 3-5 రోజులప్పుడు కలుపు నివారణగా పైరజోసల్ఫురాన్ఇథైల్ |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| | ఎకరాకు 80 గ్రా. చొప్పున ఒక లీటరు నీటిలో కలిపిన ద్రావణాన్ని 20 కిలోల ఇసుకలో కలిపి సమానంగా వెదజల్లుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం వాతావరణం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా సాఫ్ (బావిస్టిన్ + మాంకోజెబ్) 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| హార్స్ గ్రామ్ | సెప్టెంబరు మాసం ఉలవ పంట విత్తుకొనుటకు అనుకూలం. ఉలవ పంట విత్తే రైతులు పి.డి.ఎం.-1, వి.జెడ్.ఎం.-1, పి.హెచ్.జి.-9, పి.హెచ్.జి.-62 వంటి రకాలను ఎన్నుకొని విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తు దూరం వరుసల మధ్య 30 సెం.మీ. మరియు మొక్కకు మొక్కకు మధ్య 10 సెం. మీ. ఉండేలా చూడాలి. |
| కంది | • జిల్లాలో నీటి వసతి క్రింద రబీ కంది విత్తుకొనే రైతులు మేలైన రకాలను ఎన్నుకొని వరుసకు వరుసకు మధ్య 60-90 సెం.మీ. మరియు వరుసకు వరుసకు మధ్య 10 సెం.మీ. ఎకరాకు 10-12 కిలోల విత్తనం చొ.న. విత్తుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| టమోటా | ప్రస్తుత వాతావరణం టమోటలో ఎండు మరియు వడలు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |